



అభివృద్ధికి సహకరిస్తున్న వారందరికీ అభినందనలు

కలెక్టర్ గౌతమి గణతంత్ర దినోత్సవ ప్రసంగం

అట్టహాసంగా వేడుకలు

అనంతను అగ్రగామిగా నిలుపుదాం

ప్రతి పైసా పారదర్శకంగా నిరుపేదల చెంతకు..

జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్



సాయుధ దళాల కవాతు



పరేడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

అనంతపురం టౌన్, జనవరి 26: కరువు జిల్లాగా గతం నుంచి పేరుపొందిన అనంతను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతిఒక్కరూ పాటుపడదామని కలెక్టర్ గౌతమి పిలుపునిచ్చారు. 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా నిర్వహించారు. కలెక్టర్ గౌతమి జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో పరేడ్ వీక్షిస్తూ సాయుధ దళాల నుంచి కలెక్టర్ గౌతమి, ఎస్పీ అన్బురాజన్ గౌరవ వందనంను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అనంత జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసికెళ్లడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా సమాజంలో గౌరవంగా జీవించాలని 14 రకాల పింఛన్లు ప్రతినెలా 2,94,232 మందికి రూ.712 కోట్లు అందజేస్తున్నామన్నారు. వైఎస్సార్ సున్నావడ్డీ పథకం కింద 31,868 గ్రామీణప్రాంత మహిళా సంఘాల సభ్యులకు రూ42.95కోట్లు, పట్టణప్రాంతాలకు చెందిన 10,318సంఘాలకు రూ.18,64 కోట్లు జమ చేశామన్నారు. జగనన్న తోడు, జగనన్న విదేశీ విద్యాదీవెన, కాపునేస్తం, వాహనమిత్ర, నేతన్ననేస్తం తదితర పథకాల కింద లక్షల మందికి ఆర్థికసాయం అందజేశామన్నారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, కంటివెలుగు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్, తదితర వైద్యకార్యక్రమాల ద్వారా లక్షల మందికి ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ చదువుకోవాలనే ఉద్దేశంతో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు అమ్మఒడి కింద ఏటా రూ.13 వేలు ఒక్కో విద్యార్థికి ఇస్తున్నామన్నారు. మనబడి, నాడు-నేడు కింద పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించామన్నారు. పౌష్టికాహారం కోసం మధ్యాహ్న భోజనం ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. 2023 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయినందుకు 28 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. బెలుగుప్ప, యల్లనూరు, బొమ్మనహాళ్ మండలాలను ప్రకటించాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ప్రతి రైతు కుటుంబానికి వైఎస్సార్ రైతుభరోసా, పీఎం కిసాన్ కింద ఏటా రూ.13,500 ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఉచితంగా రోజుకు 9 గంటలు కరెంట్ ఇస్తున్నామన్నారు. పంటల బీమా కింద రైతులకు పరిహారం ఇస్తున్నామన్నారు. భూసమస్యలు లేకుండా చూడాలనే ఉద్దేశంతో వ్యవసాయ, వ్యవసాయేతర, గ్రామకంఠం స్థిరాస్తులను జగనన్న శాశ్వత భూహక్కు పథకం కింద రీసర్వే చేపట్టామన్నారు. హక్కుదారులకు శాశ్వత భూహక్కు పత్రాలు అందిస్తున్నామన్నారు. హంద్రీనీవా నీటి ద్వారా 26 చెరువులకు నింపామన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాలో 6లక్షలకుపైగా కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామన్నారు. నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వేల ఇళ్లు మంజూరు చేసి, కట్టిస్తున్నామన్నారు. కూలీలు వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకం ద్వారా 3 లక్షలమందికిపైగా పనులు కల్పించి, ఆదుకుంటున్నామన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ఇళ్ల వద్దకే పాలన కొనసాగిస్తూ ప్రభుత్వ సేవలు అందిస్తున్నామన్నారు. ప్రాధాన్యత పరంగా ప్రభుత్వ భవనాలు, రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. అమృత్ పథకం ద్వారా మున్సిపాలిటీల్లో రక్షిత మంచినీరు ఇస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ అనంత జిల్లాను అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు మరింత కష్టపడి పనిచేద్దామని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు కలెక్టర్ గౌతమి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగరపాలక కమిషనర్ మేఘస్వరూప్, జడ్పీ సీఈఓ వైఖోమ్‌నిదియా, డీఆర్వో గాయత్రీదేవి, ఆర్డీఓలు, అన్నిశాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

డీఆర్‌డీఏ శకటానికి మొదటి బహుమతి



డీఆర్‌డీఏ శకటం



ఆకట్టుకున్న విన్యాసాలు



భరతమాతా చిన్నారి



అనంతపురం కల్చరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా వివిధ శాఖల శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత పోలీసులు ప్లటూన్ల వారీగా, ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు చేస్తూ జిల్లా కలెక్టర్ గౌతమి, ఎస్పీ అన్బురాజన్‌కు గౌరవవందనం సమర్పించారు. అనంతరం శకటాల ప్రదర్శనలో భాగంగా దిశ పోలీసు విభాగానికి చెందిన వాహనాలు, అగ్నిమాపకశాఖ వాహనాలు ప్రదర్శనగా ముందుకు సాగాయి. వ్యవసాయ పథకాలను ప్రదర్శిస్తూ వ్యవసాయశాఖ శకటం, పశుసంవర్ధకశాఖ శకటాలు, నవరత్నాల్లో భాగంగా అందరికీ ఇళ్లు పేరుతో గృహనిర్మాణశాఖ శకటం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ.. ఉపాధి పనుల ఆవశ్యకతను తెలుపుతూ నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) శకటం, జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ గురించి వివరిస్తూ అహుడా శకటం, ప్రజారోగ్యం మెరుగునకు చేపడుతున్న చర్యలను వివరిస్తూ వైద్య ఆరోగ్యశాఖ శకటం, మహిళాభివృద్ధి- చిరువ్యాపారులకు నగదు సహకారం వంటివాటిని తెలియజేస్తూ జిల్లా గ్రామీణాభివృద్ధి (డీఆర్‌డీఏ) శకటం, మనబడి... నాడు-నేడు అంటూ విద్యాశాఖల శకటాలు ఆయా శాఖలద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రదర్శనగా సాగాయి. అనంతరం పోలీసు జాగిలాలు కలెక్టర్, ఎస్పీకి వందనం సమర్పించాయి. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా పోలీసు రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్‌కు చెందిన విద్యార్థులు జయహో అంటూ 'పేట్రియేటిక్ మ్యూజిక్'కు, గార్లదిన్నె కేజీబీవీ విద్యార్థినులు 'పాడుదుమా.. స్వేచ్ఛాగీతం', అనంతపురం నగరానికి చెందిన విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 'సరిహద్దున నీవు లేకుంటే', బుక్కరాయసముద్రం కేజీబీవీ చిన్నారులు 'జయహో జయహో', యాటకల్లు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు 'నింగి ఒంగి.. నేల పొంగి', కూడేరు కేజీబీవీ విద్యార్థులు 'జయము జయము భారత మాత' అనే దేశభక్తిగీతాలకు నృత్యాలు చేస్తూ వీక్షకులను మైమరిపింపజేసారు. ఈ ఏడాది వేడుకల్లో ప్రత్యేకించి పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రముఖుల కిడ్నాప్‌ను ఛేదించే ఘట్టం, అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో త్రివర్ణ ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల అనతరం ఆయా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. శకటాల ప్రదర్శనలో డీఆర్‌డీఏ శాఖ శకటం ప్రథమస్థానం, జిల్లా విద్యాశాఖ శకటం ద్వితీయ, వైద్య ఆరోగ్యశాఖ, డీసీహెచ్ఎస్ శకటాలు తృతీయ, అగ్నిమాపకశాఖ శకటం నాలుగో స్థానంలో నిలిచాయి. స్టాల్స్‌లో రెవెన్యూ-సర్వే శాఖ మొదటిస్థానం, ఐసీడీఎస్ స్టాల్ ద్వితీయ, మెప్మా స్టాల్ తృతీయ అవార్డులను అందుకున్నాయి. ఆయా శాఖల సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. విజేతలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం స్టాల్స్‌ను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు.



అలరించిన చిన్నారుల నృత్యం

ఉరవకొండలో నేడు రా.. కదలిరా..

హాజరుకానున్న టీడీపీ అధినేత చంద్రబాబు



ఉరవకొండ, జనవరి 26: రా..కదలిరా.. పేరుతో శనివారం ఉరవకొండ శివారులోని అనంతపురం రహదారి పక్కన టీడీపీ నిర్వహించనున్న బహిరంగసభకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రా.. కదలిరా పేరుతో ఒక బహిరంగసభ నిర్వహించాలని టీడీపీ అధిష్టానం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఉరవకొండలో నిర్వహించనున్న బహిరంగసభలో పార్టీ అధినేత చంద్రబాబు నాయడు పాల్గొని ప్రసంగిస్తారు. సుమారు పది ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన బహిరంగసభ ఏర్పాట్లును జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, పరిశీలకులు హనుమంతురావు తదితరులు శుక్రవారం పర్యవేక్షించారు. బహిరంగవేదిక, గ్యాలరీ, వాహనాల పార్కింగ్, హెలీప్యాడ్ తదితరపనులను పరిశీలించారు. ఉరవకొండ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనే అవకాశముంది. బహిరంగసభ జనసమీకరణపై ఎమ్మెల్యే కేశవ్, నాయకులకు దిశానిర్దేశం చేశారు. సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులు ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అరాచకపాలన అంతానికి సిద్ధం

చరిత్రలో నిలిచిపోయేలా రా.. కదలిరా సభ.. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కాలవ, ఎమ్మెల్యే పయ్యావుల



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాలవ, పయ్యావుల

ఉరవకొండ, జనవరి 26: వైసీపీ అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు రా.. కదలిరా కార్యక్రమాన్ని శనివారం పట్టణ శివారులోని అనంతపురం రహదారిలో నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం వారు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభ అనంతరం రాత్రి చంద్రబాబు బసచేసే ప్రాంతాన్ని పరిశీలించి, ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. అనంతరం కాలవ మాట్లాడుతూ టీడీపీ హయాంలో జిల్లా అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు 30శాతం చేశామన్నారు. కాలువ సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచుతామని చెప్పిన వైసీపీ నాలుగున్నరేళ్లైనా కాలువలో తట్టెడు మట్టికూడా తీయలేదన్నారు. జీడిపల్లి, పేరూరు, బీటీ ప్రాజెక్టు పనులను వైసీపీ ప్రభుత్వం ఆపేసిందన్నారు. సామూహిక బిందు సేద్య ప్రాజెక్టును కూడా మూలన పడేసిన ఘనత వైసీపీదేనన్నారు. అనంతపురం జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే కేశవ్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీసభలకు లక్షలాది మంది తరలి వస్తున్నారంటే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎంత ఉందో స్పష్టమవుతోందన్నారు. చంద్రబాబు సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమపథకాల పేరుతో ప్రచారం ఎక్కువ, పని తక్కువ అని ఆయన విమర్శించారు. చంద్రబాబు రా..కదలిరా సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు గడ్డం సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే వెంకటేశులు, పరిశీలకులు హనుమంతురావు, టీడీపీ రాయలసీమ ప్రచార కార్యదర్శి బీవీ వెంకటరాముడు, స్థానిక టీడీపీ నాయకులు దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, వాల్మీకి శ్రీనివాసులు, నెట్టెంరాంబాబు, ప్యారంకేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, సీతారాములు పాల్గొన్నారు.

రాగానే ఆ వీఆర్వో చేసిన అక్రమాలపై విచారణ చేయిస్తామన్నారు. ప్రజలందరూ ఆలోచించి అరాచక ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, నేతలు రామసుబ్బమ్మ, అంకే అమరేంద్ర, రామకృష్ణారెడ్డి, మాడెం సూర్యనారాయణరెడ్డి, ముత్యాలప్ప, కిష్టప్ప పాల్గొన్నారు.

వైసీపీ నుంచి భారీగా వలస

మండలంలోని కనుముక్కల గ్రామంలో వైసీపీకి భారీషాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన 45 కుటుంబాల నుంచి 100మందికిపైగా టీడీపీలోకి చేరారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పప్పురాటి మహేశ్ ఆధ్వర్యంలో వారు పరిటాల సునీత సమక్షంలో టీడీపీలో చేరారు.

రాప్తాడు, ధర్మవరం రెండు సీట్లూ మావే

ప్రకాశ్‌రెడ్డి అసత్య ప్రచారాలు నమ్మకండి

మాజీ మంత్రి పరిటాల సునీత



పరిటాల సునీత సమక్షంలో టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి, జనవరి 26: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాప్తాడు, ధర్మవరం స్థానాల నుంచి తామే పోటీ చేస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత స్పష్టంచేశారు. ఓటమి భయంతో రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి తమ కుటుంబంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని కనుముక్కల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని ప్రకాశ్‌రెడ్డిపై మండిపడ్డారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి కేవలం మాయమాటలు చెప్పడంలో దిట్ట అనీ, ప్రజలు ఆ మాటలను నమ్మే స్థితిలో లేరన్నారు. ఫ్యాక్షన్ వద్దని ప్రశాంతతే ముఖ్యమని పరిటాల రవీంద్ర చాలా గ్రామాల్లో శాంతి నెలకొల్పారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంతో మందిపై అక్రమ కేసులు బనాయించారనీ, వారు ఉసురు తగలక తప్పదన్నారు. అధికారం శాశ్వతంకాదన్న విషయాన్ని ఎమ్మెల్యే సోదరులు గుర్తుపెట్టుకోవాలన్నారు. సీకేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఓ వీఆర్‌ఓను అడ్డు పెట్టుకుని వందల ఎకరాల పేదల భూములను లాక్కొని వందల కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి

శింగనమల నియోజకవర్గానికి ఇన్‌చార్జి లేరు

టూమెన్ కమిటీ ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు

అభ్యర్థిగా ఎవరినీ నియమించలేదు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాయలసీమ జోన్ పరిశీలకుడు బీద రవిచంద్రయాదవ్



మాట్లాడుతున్న బీద రవిచంద్రయాదవ్

అనంతపురం, జనవరి 26 ఆంధ్రజ్యోతి: శింగనమల నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా ఎవరూ లేరని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాయలసీమ జోన్ పార్టీ పరిశీలకుడు బీద రవిచంద్రయాదవ్ స్పష్టంచేశారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో అయన మీడియాతో మాట్లాడుతూ.. శింగనమల నియోజకవర్గానికి ఉన్నది టూమెన్ కమిటీ మాత్రమేనన్నారు. కమిటీ ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. శింగనమలకు అభ్యర్థిగా ఎవరినీ అధిష్టానం ఖరారు చేయలేదన్నారు. నియోజకవర్గ పరిశీలకుడిగా గుర్రం నాయుడు వ్యవహరిస్తున్నారన్నారు. శింగనమల నియోజకవర్గానికి గతంలో పోటీచేసిన బండారు శ్రావణి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు, కంబగిరి రాముడుతోపాటు ఆయన కోడలు, డ్వామాలో ఇంజనీరుగా ఉన్న రమేష్, గ్రానైట్ వ్యాపారి బండారు రామాంజనేయులు ఇలా అనేక మంది పార్టీ టికెట్ ఆశిస్తున్నారన్నారు. వీళ్లే కాకుండా గతంలో పార్టీలో పనిచేసి బయటికి వెళ్లిన వారు టికెట్ అవకాశం ఇస్తే మళ్లీ చేరుతామంటున్నారన్నారు. ఇలా ఎవరికి వారు పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. టూమెన్ కమిటీ, పార్టీ పరిశీలకుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ ముఖ్యులతో మాట్లాడకుండా అభ్యర్థి ఎంపికపై ఏకపక్ష నిర్ణయాలు ఉండవన్నారు. కాగా.. టూమెన్ కమిటీ ఇప్పటి వరకూ ఫలానా వ్యక్తికి టికెట్ ఇవ్వాలని గానీ.. ఇవ్వొద్దనిగానీ కోరలేదన్నారు. పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా పనిచేస్తామని టూమెన్ కమిటీ సభ్యులు చెబుతున్నారన్నారు. సమావేశంలో శింగనమల నియోజకవర్గ టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు, నియోజకవర్గ పరిశీలకుడు గుర్రం నాయుడు పాల్గొన్నారు.

పురస్కారాల చిత్రమాలిక

అనంతపురం టౌన్/పుట్టపర్తిరూరల్, జనవరి 26: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా కేంద్రాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఉత్తమ సేవలందించిన జిల్లాస్థాయి అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్లు గౌతమి, అరుణ్‌బాబు పురస్కారాలు అందజేశారు. ఈ ప్రదానోత్సవం సందడిగా సాగింది. పురస్కారాలు అందుకున్న జిల్లా అధికారుల వివరాలివీ..

అనంతలో..



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అనంతపురం ఆర్డీఓ వెంకటేష్



రాణి సుస్మిత, కళ్యాణదుర్గం ఆర్డీఓ | శ్రీనివాసరెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ | గురుస్వామి శెట్టి, డీపీఆర్ఓ | రూప్లానాయక్, సర్వే శాఖ అధికారి | అశోక్‌కుమార్, స్టాటిస్టికల్ అధికారి | మధుసూదన్ రావు, ఎస్సీ వెల్ఫేర్ జేడీ | కుష్బూకొఠారి, బీసీ వెల్ఫేర్ డీడీ | వీర్రాజు, ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్

శోభారాణి, జిల్లా సివిల్‌సప్లై అధికారి | ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ అధికారి | సుబ్రమణ్యం, పశుసంవర్ధక శాఖ జేడీ | నరసింహారెడ్డి, హౌసింగ్ అధికారి | శ్రీదేవి, ఐసీడీఎస్ పీడీ | రవిశంకర్, ఎన్ఐసీ అధికారి | నాగేశ్వరరెడ్డి, పర్యాటక అధికారి | కిశోర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ | సతిరాజా, ఎల్‌డీఎం | ఫిరోజ్‌ఖాన్, ఏపీఎంఐపీ పీడీ | విజయలక్ష్మి, మెప్మా పీడీ

భాస్కర్, పంచాయతీరాజ్ ఎస్ఈ | ఇషాక్ బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ | విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ | కలెక్టరేట్ సూపరింటెండెంట్ | ఆంజనేయులు, డీటీ, కలెక్టరేట్ | సోమశేఖర్, డీటీ కలెక్టరేట్ | సంజీవరెడ్డి, కలెక్టర్ సీసీ | మురళి, గన్‌మెన్ | ఉషారాణి, తహసీల్దార్, గార్లదిన్నె

విజయభాస్కర్, ఏఎస్ఐ | సుకుమార్ బాబు | వెంకటేష్ యాదవ్ | భీమేశ్వర | విశ్వనాథ్ చౌదరి | హమీద్ ఖాన్ | సైఫుల్లా | మధుసూదన్ రావు | సురేష్ | రవిప్రకాష్ | చంద్రశేఖర్

ప్రసన్నకుమార్ | పాండవ | జయరాం | అక్రమ్‌బాషా | ప్రవీణ్‌కుమార్ | భరత్ రాజు | విజయభాస్కర్‌రెడ్డి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ | రామకృష్ణ, సెబ్ ఎస్ఐ | ధరణి కిషోర్, త్రీటౌన్ సీఐ | జావెద్ బాషా, టూటౌన్ ఎస్ఐ | నాగమధు, వన్‌టౌన్ ఎస్ఐ

నరేంద్రరెడ్డి, విడపనకల్లు | రామస్వామిరెడ్డి | ప్రవీణ్, అనంత రూరల్ ఎస్ఐ | రఘునాథరెడ్డి, విడపనకల్లు ఎస్ఐ | మునీర్ అహ్మద్, రాప్తాడు ఎస్ఐ | ప్రవీణ్‌కుమార్, ఉరవకొండ సీఐ | హనుమంతు, ఏఎస్ఐ | హరినాథ్, కళ్యాణదుర్గం సీఐ | శంకర్‌రెడ్డి, గుంతకల్లు సీఐ | ఇందిర, స్పెషల్ బ్రాంచ్ సీఐ | జాకీర్ హుస్సేన్, స్పెషల్ బ్రాంచ్ సీఐ

వెంకటకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ | అల్తాఫ్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ | జేటీ నాయుడు, సీసీఎస్ సీఐ | నాగరాజు, సీసీఎస్ సీఐ | దేవానంద్, సీఐ | రాముడు, ఏఆర్ ఆర్ఐ | జాకీర్ హుస్సేన్, సైబర్‌సెల్ సీఐ | రవి, ఏడీఏ అనంతపురం | సోమశేఖర్, ఏఓ గార్లదిన్నె

నాగరత్నమ్మ, ఏడీ వైద్య శాఖ | సాయి ప్రసాద్, సీఐ | సత్యనారాయణ, హెచ్ఎం, ఎస్సీ | నాగరాజు, ఏపీఎస్

పుట్టపర్తిలో..



వంశీకృష్ణ, ఆర్డీఓ, కదిరి | రమేష్‌రెడ్డి, ఆర్డీఓ, ధర్మవరం | భాగ్యరేఖ, ఆర్డీఓ, పుట్టపర్తి | కొండయ్య, డీఆర్వో



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్



ఎస్వీ కృష్ణారెడ్డి, జిల్లా వైద్యాధికారి | శ్యామల, డీఎఫ్‌ఓ, సోషల్ ఫారెస్ట్ | పద్మమ్మ, జాయింట్ డైరెక్టర్, సెరికల్చర్ | సుదర్శన్, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి | చంద్రశేఖర్, జిల్లా ఉద్యాన శాఖాధికారి | సుబ్బారావు, జిల్లా వ్యవసాయాధికారి

విజయకుమార్, డీపీవో | నరసయ్య, డీఆర్‌డీఏ పీడీ | మోహన్‌రామ్, గిరిజన సంక్షేమాధికారి | నిర్మలజ్యోతి, బీసీ సంక్షేమాధికారి | లక్ష్మీకుమారి, పీడీ, ఐసీడీఎస్ | వెంకటనారాయణ, డీఈఈ హౌసింగ్ అధికారి

చాంద్‌బాషా, పరిశ్రమల అధికారి | కరుణాసాగర్‌రెడ్డి, ట్రాన్స్‌పోర్టు అధికారి | నాగేశ్వర్‌రెడ్డి, టూరిజం అధికారి | వేలాయుధం, డీపీఆర్‌ఓ | హేమంత్‌రెడ్డి, అగ్నిమాపక అధికారి | రషీద్‌ఖాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

శివారెడ్డి, జిల్లా నోడల్ అధికారి | రవీంద్రనాథ్ రెడ్డి, డీఎఫ్‌ఓ | సంజీవప్ప, ఈఈ, ట్రాన్స్‌కో | చంద్రశేఖర్‌రెడ్డి, మత్స్యశాఖాధికారి | విజయప్రసాద్, డ్వామా పీడీ | అశ్వత్థనారాయణ, డీఈఓ

నరసింహమూర్తి డీపీఈఓ | సూర్యనారాయణ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ | క్రిష్ణకుమారి, జిల్లా రిజిస్ట్రార్ | నాగమల్లిక జిల్లా ట్రెజరీ అధికారి | మధుసూదన్, ప్రజారవాణా అధికారి | ప్రమోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ హిందూపురం

మళ్లీ మీరే రావాలన్నా.. చంద్రన్నా..!

- రద్దయిన పథకాలు పునరుద్ధరించాలి
- జిల్లా అభివృద్ధితో పాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా బీజం వేయాలి
- నిరుద్యోగ యువత ఉపాధి ఆశలు చిగురించేలా చేయాలి
- కరువు నేలలో జలాలు పారించాలి
- కరువు రైతుల ఆశలు చిగురింపజేయాలి
- నేడు ఉరవకొండలో చంద్రబాబు రా... కదలిరా బహిరంగ సభ



అనంతపురం, జనవరి26 (ఆంధ్రజ్యోతి) : చంద్రన్నా... మళ్లీ మీరే రావాలన్నా... కరువు జిల్లా ప్రజానీకం ఆశలు చిగురించేలా పాలన అందించాలి. మాట తప్పని... మడమ తిప్పని వంశం మాదంటూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముంచేశాడు. జిల్లా మనవడినంటూ నమ్మించి మోసం చేశాడు. వైసీపీ నాలుగున్నరేళ్లకుపైబడిన పాలనలో కరువు జిల్లా అభివృద్ధికి నోచుకోలేదు. బటన్ నొక్కుడు తప్పా... జిల్లాకు చేసిన ప్రయోజనం శూన్యం. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు తేలేదు. వ్యవసాయమే కరువు జిల్లా రైతాంగానికి జీవనాధారం. సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిండా నిర్లక్ష్యం చూపారు. జిల్లా రైతాంగంపై పడిన ఆ ప్రభావం ఇప్పటికీ రైతన్నను కోలుకోని దెబ్బతీసింది. ఇప్పటి వరకూ పెండింగ్ ప్రాజెక్టులకుగానీ, రిజర్వాయర్లకుగానీ ఒక్క పైసా నిధులు విడుదల చేయలేదు. జిల్లాకు అనేకసార్లు ముఖ్యమంత్రి హోదాలో వచ్చిన జగన్ బటన్ నొక్కడం... విపక్షాలపై అక్కస్సు వెల్లగక్కడంతోనే సరిపెట్టాడుగానీ... కరువు జిల్లాకిచ్చిన హామీల అమలుపై నోరు తెరవలేదు. హంద్రీనీవా కాలువను విస్తరించి 10 వేల క్యూసెక్కులకు నీటి సామర్థ్యాన్ని పెంచుతానని ప్రతిపక్ష నేతగానే కాకుండా... అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి హోదాలోనూ మాటిచ్చి తప్పారు. హెచ్ఎల్సీ ఆధునీకరణను అటకెక్కించారు. ఒక్క గంపెడు మట్టి తీయలేకపోయారు. పేరూరు, భైరవానితిప్ప, ఉంతకల్లు రిజర్వాయర్లను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మళ్లీ మీరే రావాలని ఎందుకంటున్నామంటే...? టీడీపీ ఐదేళ్ల పాలనలోనే జిల్లాలో అనేక ప్రాజెక్టులు పురుడు పోసుకున్నాయి. జలకళను సంతరించుకున్నాయి. ఆఘమేఘాల మీద జీడిపల్లి రిజర్వాయర్‌కు హంద్రీనీవా ద్వారా నీటిని తెప్పించడంతోనే కియా పరిశ్రమ వచ్చిందన్నది జిల్లా ప్రజానీకానికి ఎరుకే. ఆ పరిశ్రమ రాకతో వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించింది. నిరుద్యోగ యువతలో ఆశలు నింపారు. రాష్ట్రంలో ప్రభుత్వ మార్పిడితో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఒక్క పరిశ్రమ స్థాపించలేకపోవడంతో నిరుద్యోగ యువత ఆశలు అడియాశలయ్యాయి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న పరిస్థితులు కరువు జిల్లాలో లేకపోలేదు. అలాంటి నిరుద్యోగ యువత ఆశలు చిగురించేలా పరిశ్రమలు తీసుకురావాల్సిన బాధ్యత చంద్రన్నపై ఉందన్నది కరువు జిల్లా ప్రజానీకం నమ్మకం. నాడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల జీవనప్రమాణాల పెంపునకు బీజం వేశారు. వైసీపీ ప్రభుత్వం ఆ పథకాలన్నింటిని రద్దు చేయడంతో ఆ వర్గాలు డీలాపడ్డాయి. నా ఎస్సీ నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అని వైసీపీ ప్రభుత్వం చెప్పుకోవడమే తప్పా... ఆ వర్గాలకు మేలు చేసిన దాఖలాలు దాదాపుగా లేవనే చెప్పాలి. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లు అలంకార ప్రాయంగా మారాయి. ఆ కార్పొరేషన్లకు ఒక్క పైసా నిధులిచ్చిన పరిస్థితులు లేవు. టీడీపీ హయాంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా రూ. వేలకోట్లు రుణాలు పొందిన ఆ వర్గాలు ఉపాధి మార్గాలకు బాటలు వేశాయి. తద్వారా ఆ వర్గాల్లో జీవన ప్రమాణాలు పెరిగాయి. ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు పెంపులో భాగంగా సబ్సిడీలతో ఇథియోస్, ఇన్నోవా కార్లు ఇచ్చారు. బీసీలకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లిచ్చారు. చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు సబ్సిడీ రుణాలిచ్చి ఆదుకున్నారు. మరీ ముఖ్యంగా కరువు జిల్లా రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్సీలకు వందశాతం, ఇతర వర్గాలకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు అందజేసి రైతన్నలకు బాసటగా నిలిచారు. వైసీపీ ప్రభుత్వం వాటన్నింటిని రద్దుచేసి కరువు రైతును మరింత అప్పుల ఊబిలోకి నెట్టేలా చేసింది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జలకళలు పారించి కరువు రైతన్న కళ్లల్లో ఆనందాన్ని నింపాల్సిన బాధ్యత చంద్రన్న మీపై ఉందన్నది ప్రజల నమ్మకం. ఉరవకొండలో రా... కదలిరా సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో... ఆ ప్రాంతానికి సంబంధించి ఒక విషయాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. 2017లో అప్పట్లో ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జలదీక్ష పేరుతో మహాధర్నా నిర్వహించారు. ఉరవకొండ నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు ఇవ్వాలని అప్పట్లో టీడీపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. హంద్రీనీవా ద్వారా డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేస్తే... జిల్లాలో 1.18 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళివ్వొచ్చని జగన్ చెప్పారు. టీడీపీ ప్రభుత్వం ఆ పని చేయలేదని, తాను అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఆ పని చేసి చూపిస్తానని జగన్ గొప్పలుపోయారు. అధికారంలోకి రావడం... ఐదేళ్ల పాలన పూర్తికావస్తున్నా.. ఆ హామీ ఇప్పటికీ నెరవేర్చింది లేదు. దీన్నేమంటారు జగనన్నా..? మాట తప్పడం... మడమ తిప్పడం కాదా..? అని ఉరవకొండ రైతాంగం నిలదీస్తోంది. జగన్ ఇచ్చిన ఆ హామీ చంద్రన్న నెరవేరుస్తారనే ఆశలు ఉరవకొండ ప్రజానీకంలో చిగురిస్తున్నాయి.

చంద్రబాబు పర్యటన షెడ్యూల్ వివరాలివే...

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శనివారం ఉరవకొండ నియోజకవర్గంలో నిర్వహించనున్న రా.. కదలిరా బహిరంగ సభకు రానున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఆయన అన్నమయ్య జిల్లా పీలేరు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 4.00 గంటలకు ఉరవకొండ నియోజకవర్గ కేంద్రానికి సమీపంలోని లత్తవరం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అవుతారు. సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకూ లత్తవరం సమీపంలో ఏర్పాటు చేసిన రా.. కదలిరా బహిరంగ సభలో పార్టీ శ్రేణులు, ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఆ కార్యక్రమం అనంతరం సభా ప్రాంగణానికి సమీపంలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో చంద్రబాబు ఆ రాత్రికి బస చేస్తారు. 28న ఉదయం 9.55 గంటలకు హెలికాప్టర్‌లో నెల్లూరు జిల్లాకు బయలుదేరి వెళ్తారు.

పయ్యావులది టీడీపీలో మూడు దశాబ్దాల ప్రయాణం..

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్‌ది తెలుగుదేశం పార్టీలో మూడు దశాబ్దాల మైలురాయి చేరుకుంది. 1994లో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుంచి ఉరవకొండ నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో ఓడినా... గెలిచినా... నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యంగా... ముందుకు సాగుతున్నారు. రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూస్తూ ఒడిదుడుకులను అధిగమిస్తూ ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తూ వస్తున్నారు. మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఆ నియోజకవర్గ ప్రజలు ఓడించినా... గెలిపించినా ఆ నియోజకవర్గ ప్రజల తీర్పును శిరోధార్యంగా భావిస్తూ ముందుకెళ్తున్నారు. ఓడించిన సమయాల్లో కుంగిపోకుండా... గెలిపించిన సందర్భాల్లో పొంగిపోకుండా... నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ధ్యేయమన్న రీతిలో పయ్యావుల మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం సాగుతోందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. టీడీపీలో మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నియోజకవర్గ ప్రజల అభివృద్ధే తన ధ్యేయంగా పయ్యావుల తనదైన ముద్రను చాటుకుంటున్నారు.

భారీ జనసమీకరణే లక్ష్యం...

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్వహించనున్న రా... కదలిరా బహిరంగ సభకు భారీ జనసమీకరణే లక్ష్యంగా ఆ పార్టీ అనంత జిల్లా ముఖ్య నేతలు సమాయత్తమయ్యారు. ప్రతి నియోజకవర్గ బాధ్యులు, ముఖ్యనేతలు భారీ జనసమీకరణ విషయంలో ఒక సవాల్‌గా తీసుకున్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి 10 వేల మందిని తరలించాలనే లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ఆ దిశగా ముందుకు సాగుతున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో నిర్వహించే రా... కదలిరా బహిరంగసభ జిల్లా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోవాలనే ధ్యేయంగా ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు సమిష్టిగా జన సమీకరణలో నిమగ్నమయ్యారు.

వైభవంగా సంత్‌సేవాలాల్ జయంత్యుత్సవాలు

అనంతపురం కల్చరల్, జనవరి 26: బంజారాల ఆరాధ్య దైవమైన సంత్‌సేవాలాల్ 285వ జయంత్యుత్సవాలను నగరంలో శుక్రవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. అఖిలభారత బంజారా సేవాసంఘం ఆధ్వర్యంలో రెండో రోడ్డులోని బంజారా భవన్ నుంచి చేపట్టిన శాంతి సద్భావనయాత్ర శోభాయమానంగా సాగింది. అంతకుముందు సేవాఘడ్ ప్రధాన కార్యదర్శి టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్ అధ్యక్షతన నిర్వహించిన సభకు ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి, తెలంగాణ నుంచి విచ్చేసిన రమేష్ గురూజి, సేవాఘడ్ ట్రస్టు వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్, అఖిల భారత సేవా సంఘం బంజారా సేవాసంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రమణ నాయక్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ఈ శాంతి సద్భావనయాత్ర కేవలం బంజారాలకే కాకుండా మొత్తం సమాజానికి ఆధ్యాత్మిక చింతన, ఆచార వ్యవహారాలను తెలియజేసేందుకు దోహదపడుతుందన్నారు. గిరిజనులకే కాక అన్ని సామాజిక వర్గాల వారికి ఆదర్శమూర్తిగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ నిలిచారని కొనియాడారు. సమాజంలో శాంతి నెలకొల్పేందుకు ఏటా గణతంత్ర దినోత్సవం రోజున శాంతిసద్భావన యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అతిథులు జెండా ఊపి శాంతి సద్భావన యాత్రను ప్రారంభించారు. యాత్రముందు బంజారాల సంప్రదాయం ఉట్టిపడేలా వేషధారణలు, నృత్యాలతో సందడి చేశారు. రెండో రోడ్డు నుంచి రైల్వేస్టేషన్, క్లాక్‌టవర్, సప్తగిరి సర్కిల్ మీదుగా నాయక్‌నగర్ వరకు ఈ యాత్ర సాగింది. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శేఖర్‌బాబు, అఖిల భారత బంజారా సేవాసంఘ్ రాష్ట్ర కార్యదర్శి చక్రే నాయక్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలాజీనాయక్, బాబూ నాయక్, సేవాఘడ్ ట్రస్టు కోశాధికారి బాలానాయక్, ఉపాధ్యక్షుడు బీఆర్ రంగ్లానాయక్, ఏబీఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్‌నాయక్, మహిళావిభాగం నాయకురాళ్లు సుగుణబాయి, శివమణిబాయి, బంజారా భవన్ స్థలదాతలు శ్రీనివాస్ శౌరి, హరీష్ శౌరి, ఆలిండియా గిరిజన ఉద్యోగుల సంఘం నాయకుడు అశోక్ నాయక్ పాల్గొన్నారు.



వెండిరథంలో సేవాలాల్ మహరాజ్ ఊరేగింపు



మాట్లాడుతున్న రమేష్ గురూజీ

ఎంపీడీఓల బదిలీ..

అనంతపురం విద్య, జనవరి 26: ఎన్నికల వేళ... ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలువురు ఎంపీడీఓలను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఇతర జిల్లాల నుంచి ఉమ్మడి అనంత జిల్లాకు పలువురిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

ఇతర జిల్లాలకు బదిలీ అయినవారు..

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 38 మంది ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. ఎంపీడీఓలు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, రవి ప్రసాద్, మునెప్ప, సాయి మనోహర్, గంగావతి, నరేష్ కిష్ణ, రామారావు, నరేంద్రకుమార్, అలివేలమ్మ, బారెన్ సాహెబ్, సోనీభాయీ, శకుంతల, కొండపన్న సరస్వతి, శివశంకరప్ప, రాబర్ట్ విల్సన్, ఆజాద్, విజయలక్ష్మి, కిరణ్‌మోహన్‌రావు, రఘునాథ్‌గుత్తాను కర్నూలు జిల్లాకు బదిలీ చేశారు. ఎంపీడీఓలు రామచంద్ర, తేజోత్స్న, షకీలా బేగం, విజయ్‌భాస్కర్, నరసింహమూర్తి, శ్రీనివాసులు, లక్ష్మినరసింహులు, ప్రభాకర్,రామక్రిష్ణ, కుళ్లాయిస్వామి, యోగానందరెడ్డి, నిర్మలకుమారి, వెంకట రంగారావు, దివాకర్, సాల్మన్‌ను కడప జిల్లాకు బదిలీ చేశారు.

అనంతకు వచ్చినవారు...

ఉమ్మడి అనంత జిల్లాకు కర్నూలు జిల్లా నుంచి నరసింహ మూర్తి, గీతావాణి, అల్లాబకాష్, రాణెమ్మ, రాముడు, కొండయ్య, గౌరిదేవి, ప్రవీణ్‌కుమార్, సుహాసినమ్మ, చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, సుబ్బరాజు, విశ్వమోహన్, అజామ్ ఖాన్, మణి మంజరి, దశరథ రామయ్య, శివనాగప్రసాద్, కవిత, గోపీకృష్ణ, బంగారమ్మ, మహబూబ్ ఖాన్, మోమన్ కుమార్, వాసుదేవ గుప్తా, వెంగన్న, మహభూబ్ దౌలా, శ్రీనివాసులు, అల్లమరాజు శ్రీనివాసరావు, మంజులవాణి, దాసరి మేరీ, నాగశేషాచల రెడ్డి, శోభారాణి, వెంకటేశ్వరరెడ్డి, రమణ, దస్తగిరిని అనంతపురం జిల్లాకు నియమించారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా నుంచి నరసింహరావును అనంతపురం జిల్లాకు నియమించారు.

పలువురు ఎక్సైజ్ సీఐల బదిలీ

అనంతపురం అర్బన్, జనవరి 26: అనంత ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న పలువురు సీఐలు బదిలీ అయ్యారు. మరికొందరు ఇతర జిల్లాల నుంచి ఇక్కడికి బదిలీపై రానున్నారు. అలాగే సత్యసాయి ఏఈఎస్‌గా పనిచేస్తున్న గోవిందనాయక్‌ను చిత్తూరుకు బదిలీ చేశారు. అక్కడ పనిచేసే సహదేవను సత్యసాయి ఏఈఎస్‌గా బదిలీ చేశారు. అనంతపురం జిల్లాలో పనిచేసే నలుగురు ఎక్సైజ్ ఎస్ఐలు, సత్యసాయిలో ఒక ఎస్ఐ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఎక్సైజ్ సీఐల బదిలీలు...

ఎక్సైజ్ సీఐ	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
కృష్ణమూర్తి	అనంతపురం ఐఎంఎల్ డిపో	కర్నూలు డిపో
గురునాథ్‌రెడ్డి	అనంతపురం	చిత్తూరు
అన్నపూర్ణ	అనంతపురం ఏసీ విజిలెన్స్	చిత్తూరు ఏసీ విజిలెన్స్
నరసింహులు	శ్రీ సత్యసాయి	కర్నూలు ఫ్లయింగ్ స్క్వాడ్
వేణుగోపాల్‌రెడ్డి	శ్రీ సత్యసాయి	డిస్టిలరీ (మద్యంతయారీ కేంద్రం)
కృష్ణమూర్తి	కర్నూలు ఫ్లయింగ్ స్క్వాడ్	అనంతపురం ఏసీ విజిలెన్స్
వెంకటేశ్వర్లు	కర్నూలు ఐఎంఎల్ డిపో	శ్రీ సత్యసాయి జిల్లా ఐఎంఎఫ్ఎల్ డిపో
గౌరిప్రియ	కర్నూలు ఐఎంఎల్ డిపో	శ్రీ సత్యసాయి ఐఎంఎఫ్ఎల్ డిపో
మురళీమోహన్	తిరుపతి ఐఎంఎల్ డిపో	అనంతపురం ఐఎంఎల్ డిపో

జడ్పీలో 12 మందికి ఉద్యోగాలు



అనంతపురం విద్య, జనవరి 26: జిల్లా పరిషత్ పరిధిలో 12 మందికి కారుణ్య నియామకాల కింద శనివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఏళ్ల తరబడి కారుణ్య నియామకాలు చేపట్టలేదు. దీనిపై ఈనెల 25న 'కారుణ్యం కరువయ్యింది' శీర్షికతో ఆంధ్రజ్యోతి ఓ కథనం ప్రచురించింది. దీనికి జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, సీఈఓ వైఖోమ్ నైదియా దేవి స్పందించారు. 12 మందికి ఆఫీస్ సబార్డినేట్స్ (ఓఎస్)గా నియామకాలు ఇచ్చారు. వీరిని జడ్పీ కార్యాలయంతోపాటు అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోని పలు ఎంపీడీఓ కార్యాలయాలు, జిల్లా పరిషత్ స్కూళ్లు, అనంతపురం ఆర్‌డబ్ల్యూఎస్ నార్త్ డివిజన్ కార్యాలయాలకు పోస్టింగ్ ఇచ్చారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్ : నగరం, మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పలు కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. స్కూళ్ల ప్రాంగణాలు... మువ్వన్నెల జెండాలతో, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో వచ్చిన చిన్నారుల ఆటపాటలతో పండుగ వాతావరణానికి వేదికల య్యాయి. అనంతపురం రేంజ్ డీఐజీ కార్యాలయంలో డీఐజీ అమ్మిరెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గార్లదిన్నె మండలం మర్తాడు పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న కార్తీక్, లిఖిత, మానస రచించి పసిమొగ్గల పరిమళం పుస్తకానికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాల సాహిత్య ప్రతిభా పురస్కారం లభించింది. దీంతో ఆ విద్యార్థులను అధికారులు అభినందించారు.


సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యుల పతాకావిష్కరణ


అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల ప్రదర్శన


కోర్టు రోడ్డు శ్రీచైతన్య స్కూల్‌లో ఏజీఎం, ఇతర సిబ్బంది జెండావందనం


రఘు సైనిక్ స్కూల్‌లో..


టవర్‌క్లాక్ వద్ద జాతీయ జెండాతో ఎరా స్కూల్ విద్యార్థులు, సిబ్బంది


జెండా వందనం చేస్తున్న ఎస్పీ అన్బురాజన్


ఏడీసీసీ బ్యాంకులో జెండావందనం


జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో..


జనసేన పార్టీ మహిళా జిల్లా కార్యాలయంలో..


మర్తాడు పాఠశాలలో ప్రతిభా పురస్కారం అందుకున్న విద్యార్థినులను అభినందిస్తున్న అధికారులు

'సంపద తయారీ కేంద్రం' కబ్జా

అధికార పార్టీ నాయకుల బరితెగింపు

రాప్తాడు, జనవరి 26: రాప్తాడు మండలంలోని యర్రగుంట గ్రామం చెరువు స్థలంలో ఒక మూలన నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని అధికార పార్టీ నాయకుడు కబ్జా చేశాడు. ఈ కేంద్రాన్ని గత ప్రభుత్వ హయాంలో రూ. 3.30 లక్షలతో నిర్మించారు. ఆ కేంద్రం పక్కనే వైసీపీ నాయకుడి పొలం ఉంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తరువాత ఆ వైసీపీ నాయకుడు ఆ కేంద్రాన్ని ఆక్రమించుకున్నాడు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన అధికారులు మనది కాదుకదా అన్నట్లు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికార పార్టీ నాయకులు ఆడిందే ఆట పాడిందే పాటగా ఆ కేంద్రాన్ని ఏకంగా తన పొలం హద్దులో ఇలా కలిపేసుకున్నాడు.


యర్రగుంటలో ఆక్రమణకు గురైన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం

'రా.. కదలిరా'ను జయప్రదం చేయండి

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 26: మాజీ సీఎం చంద్రబాబు నాయుడు శనివారం ఉరవకొండలో చేపట్టిబోయే రా.. కదలిరా కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో అనంతపురం అర్బన్ పరిశీలకుడు రమణారెడ్డి, రాష్ట్ర పార్టీ పరిశీలకుడు జిలాన్ బాషాలతో కలిసి నిర్వహించిన క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు వైసీపీ అరాచక పాలనకు ఎండగట్టేందుకు చంద్రబాబునాయుడు రా కదలిరా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, నాయకులు తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, సరిపూటి రమణ, నటేష్ చౌదరి, గోపాల్ గౌడ్, రాజీవ్‌రెడ్డి, మారుతీకుమార్ గౌడ్, ముక్తియార్, గుర్రం నాగభూషణం, మార్కెట్ మహేష్, పీఎం లక్ష్మీప్రసాద్, సుధాకర్ యాదవ్, బంగి నాగ, సుదాకర్ నాయుడు, స్వప్న, రమాదేవి, వసుంధర పాల్గొన్నారు.

గార్లదిన్నె : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉరవకొండలో నిర్వహిం చనున్న రా.. కదిలిరా బహిరంగ సభకు తెలుగు తమ్ముళ్ళు తరలిరావాలని శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మండలంలో కల్లూరులో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ కి తగిన బుద్ధి చెప్పి... టీడీపీని గెలుపించుకోవాలని సూచించారు.

శింగనమల : మాజీ సీఎం చంద్రబాబు నాయుడు శనివారం ఉరవకొండలో చేపట్టిబోయే రా.. కదలిరా కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర తెలుగ యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గంగధర్, కళ్యాయప్ప, ఆది, బండి పరుసురాం కాయల సురేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి

టీడీపీ శింగనమల నియోజకవర్గ నేత బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె, జనవరి 26: చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని శింగనమల నియోజకవర్గం టీడీపీ నాయకురాలు బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం గార్లదిన్నె పరిసరాల్లోని పంట పొలాలను ఆమె పరిశీలించారు. రైతులు, కూలీలతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, చంద్రబాబుతోనే రైతు సంక్షేమం సాధ్యమని అన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమణప్ప, ఓబిరెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాసులు, విశ్వనాథ్, శివశంకర్‌రెడ్డి, గుత్తాహరి, రాయుడు, సామాల మధు, రామకృష్ణ, చల్లానాగరాజు, చింతా వెంకట్రాముడు, నారాయణరెడ్డి, నాగేంద్ర, రంగయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

నార్పల: వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌రెడ్డి కుట్రలు, కుతంత్రాలు పనిచేయవని టీడీపీదే విజయమని శింగనమల నియోజకవర్గం టీడీపీ నాయకురాలు బండారు శ్రావణి అన్నారు. శుక్రవారం మండలంలోని కర్ణపొడికి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.


గార్లదిన్నె వద్ద కూలీలతో మాట్లాడుతున్న బండారు శ్రావణి శ్రీ

పాఠశాలకు సైన్స్ పరికరాల వితరణ

ఆత్మకూరు, జనవరి 26: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.1.35 లక్షల విలువైన సైన్స్ పరికరాలను అదే పాఠశాలలో 1984లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు మల్లికార్జునరెడ్డి, మదుసూదన, గాయత్రిని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

ఏపీఎల్‌లో పలు జట్ల విజయం

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 26: జిల్లా క్రికెట్ సంఘం, ఆర్డీటీ సంయుక్తంగా శుక్రవారం స్థానిక అనంత క్రీడాగ్రామంలో సీనియర్ ఏపీఎల్ క్రికెట్ పోటీలు నిర్వహించాయి. ఈ పోటీల్లో తాడిపత్రి, గబ్బర్, హిందూపురం, సన్‌రైజ్ జట్లు విజయం సాధించినట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి మధు ఆచారి తెలిపారు.

మైనార్టీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా రామసుబ్బారెడ్డి

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి 26: జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా రామసుబ్బారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న మహమ్మద్ రఫి డిప్యూటేషన్ కాలం పూర్తవడంతో ఆయన స్థానంలో అడాల్ట్ ఎడ్యుకేషన్ శాఖలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రామసుబ్బారెడ్డిని బదిలీపై ఇక్కడ నియమించారు. దీంతో ఆయనకు ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

108 వాహనంపై ఆకతాయిల దాడి

అనంతపురం క్రైం, జనవరి 26: అత్యవసర వైద్యసేవలందించే 108 వాహనంపై ఆకతాయిలు శుక్రవారం రాత్రి దాడి చేశారు. ఆలమూరు నుంచి నగరానికి వస్తున్న వాహనంపై సోము, అమన్‌షేక్ హర్షవర్ధన్, సాయితేజ అనే వ్యక్తులు బైక్‌పై వెళ్తూ బాటిళ్లను విసరడంతో 108 వాహన ముందు అద్దం పగిలిపోయాయి. ఈ దాడిలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలూ కాలేదన్నారు. ఆ ఆకతాయిలు పట్టుకున్న వాహన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

అదనపు కమిషనర్ బదిలీ

అనంతపురం క్రైం, జనవరి 26: నగరపాలిక అదనపు కమిషనర్ రమణారెడ్డి పులివెందుల కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు. డిప్యూటీ కమిషనర్ సావిత్రిని మెప్మాలో రిపోర్ట్ చేసుకోవాలని ఆదేశించారు. ఆమె స్థానంలో నెల్లూరు జిల్లా గూడూరు కమిషనర్ ఎం.వెంకటేశ్వర్లును నియమించారు. సెక్రటరీ సంఘం శ్రీనివాసులు బదిలీ అవుతారని ప్రచారం జరుగుతోంది.

నేడు, రేపు శిక్షణా తరగతులు

అనంతపురం కల్చరల్, జనవరి 26: ఏపీఎస్ ఆర్టీసి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో కోటంకలోని గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం వద్ద ఆర్టీసీ ఉద్యోగులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎంయూఏ జిల్లా అధ్యక్షుడు ముద్దుపాటి లక్ష్మినారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణా తరగతులకు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని, ఎన్ఎంయూఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పీవీ రమణారెడ్డి, శ్రీనివాసరావు హాజరవుతారన్నారు. కాబట్టి ఆర్టీసీ ఉద్యోగులు విరివిగా పాల్గొని శిక్షణా తరగతులను విజయవంతం చేయాలన్నారు.

నేడు ఎలక్ట్రీషియన్స్ డే

అనంతపురం కల్చరల్, జనవరి 26: స్థానిక మూడో రోడ్డులోని వరసిద్ధి వినాయక ఫంక్షన్ హాల్‌లో శనివారం ఎలక్ట్రీషియన్స్ డే వేడుకలను నిర్వహిస్తున్నామని, వాటిని జయప్రదం చేయాలని ఏపీ ప్రైవేట్ ఎలక్ట్రికల్, ప్లంబర్స్ అసోసియేన్ నగర అధ్యక్షుడు బీఎస్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు శుక్రవారం సంయుక్త ప్రకటనలో కోరారు. వేడుకల్లో భాగంగా ఉదయం 8.30 గంటలకు కృష్ణ కళామందిర్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్, క్లాక్‌టవర్ బ్రిడ్జి, బళ్లారి బైపాస్, తపోవనం మీదుగా వరసిద్ధి వినాయక ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ నిర్వహించే సభలో పలు విషయాలపై చర్చిస్తామన్నారు. కావున జిల్లాలోని ఎలక్ట్రికల్ షాపుల యాజమాన్యాలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గడ్డివాములు దగ్ధం

శింగనమల, జనవరి 26: మండలంలోని నాగులగుడ్డం తాండ గ్రామానికి చెందిన రైతు కుళ్లాయప్పనాయక్ చెందిన రెండు గడ్డి వాములకు గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం నిప్పు పెట్టారు. దీంతో రూ. లక్షన్నర నష్టం జరిగిందని కుళ్లాయప్ప నాయక్ వాపోయాడు. తన పొలంలో 1500 కట్టల వరి గడ్డి, నాలుగు ఎకరాల వేరుశనగ కట్టను రెండు వాములు వేశామని, గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఆ పశుగ్రాసం పూర్తిగా కాలిపోయిందని వాపోయాడు.

ఒకే కాన్పులో ముగ్గురు ఆడ శిశువులు



కళ్యాణదుర్గం, జనవరి 26: పట్టణంలోని ఆర్డీటీ ఆస్పత్రిలో మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి ముగ్గురు ఆడపిల్లలకు శుక్రవారం జన్మనిచ్చింది. వీరు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. నాలుగేళ్ల కిందట మొదటి కాన్పులో లక్ష్మి ఓ పాపకు జన్మించింది. రెండో కాన్పులో సిజేరియన్ ద్వారా ముగ్గురు ఆడపిల్లలను ప్రసవించింది.

రైతు రుణాలు రద్దు చేయాలి

అనంతపురం విద్య, జనవరి 26: అన్నదాతల అప్పులను ప్రభుత్వాలు రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విదానాలను నిరసిస్తూ రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ చేశారు. నగరంలో ఈ ర్యాలీ కృష్ణ కళామందిర్ నుంచి టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకూ సాగింది. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక రైతుల ఆత్మహత్యలు పెరగాయన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తామని చెప్పిన... అధ్వానంగా తయారు చేశారని అన్నారు. వ్యవసాయానికి సంబంధించి మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామనడం, గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పినా నేటికీ ఆ హామీలు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ పంపుసెట్లకు మోటార్లు బిగించి రైతులకు ఉరితాళ్లు బిగిస్తున్నారని మండిపడ్డారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. వెంటనే రైతుల అప్పులను రద్దుచేయాలని, అన్నదాతలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఇతర నాయకులు చంద్రశేఖర్, నాగేంద్ర, ప్రభాకర్, నాగరాజు, బాల రంగయ్య, ఏసురత్నం, రామకృష్ణ, నారాయణస్వామి, మధు, లలితమ్మ, వెంకట్రాముడు, చలపతి, మనోహర్, సత్తార్, గోపాల్, పోతులయ్య పాల్గొన్నారు.


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


ప్రమాణ స్వీకారం చేస్తున్న వరప్రసాద్, సభ్యులు

'ఆర్యవైశ్య' సంఘం అధ్యక్షుడిగా వరప్రసాద్

అనంతపురంరూరల్, జనవరి 26: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షుడిగా జిల్లాకు చెందిన దూపకుంట శబరి వరప్రసాద్ ఎన్నికయ్యారు. ఆ మేరకు గుంటూరులో జరిగిన సంఘం సమావేశంలో శుక్రవారం కమిటీ సభ్యులతోపాటు ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి టీజీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి కాయగూరల లక్ష్మీపతి

అనంతపురం ప్రెస్‌క్లబ్ / సెంట్రల్, జనవరి 26: అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ కాయగూరల లక్ష్మీపతి జనసేన పార్టీలో చేరారు. శుక్రవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ లక్ష్మీపతికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనంత పురం అర్బన్ నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ సూచించారు. లక్ష్మీపతితో పాటు అంబరపు వెన్నెలకృష్ణ, మధుసూదన్ జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన అనంతపురం జిల్లా నేతలు గుండా మురళీకృష్ణ, కాశెట్టి సంజీవరాయుడు పాల్గొన్నారు. కాగా.. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన లక్ష్మీపతి కొన్నిసంవత్సరాలుగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయన తండ్రి నారాయణస్వామి టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా, టౌన్ బ్యాంక్ డైరెక్టర్‌గా పనిచేశారు.


పవన్‌కల్యాణ్‌తో కాయగూరల లక్ష్మీపతి

దేవాలయ నిర్మాణానికి విరాళం

అనంతపురం సెంట్రల్, జనవరి 26: ఆత్మకూరు మండలం సిద్దరాంపురం పొలిమేర పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ రూ.50 వేల విరాళం అందజేశారు. శుక్రవారం అనంతపురంలోని తన స్వగృహంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఆయన ఆ నగదును అందజేశారు.



వ్యక్తి ఆత్మహత్య

అనంతపురం క్రైం, జనవరి 26: దీర్ఘకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న నగరంలోని హమాలీ కాలనీకి చెందిన చాకలి ఓబులేసు (56) విషపు గుళికలు మింగి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతను చాలాకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. దీనికి తోడు అతని భార్యకు డయాలసిస్ చేయిస్తున్నారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన ఓబులేసు గురువారం రాత్రి విషపు గుళికలు మింగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ఆసుపత్రికి తరలించగా... అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు.

స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

ధర్మవరంరూరల్, జనవరి 26: కనగానపల్లి మండలంలో శుక్రవారం ఓ ప్రైవేటు పాఠశాల బస్సు ప్రమాదానికి గురైంది. అయితే అందులోని 20 మంది సురక్షితంగా బయటపడ్డారు. మండలంలోని దాదులూరు, చంద్రాచెర్ల గ్రామాల నుంచి విద్యార్థులు ధర్మవరం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలకు బస్సులో వెళ్తుంటారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం జీవానంద పాఠశాలకు చెందిన బస్సు దాదులూరు గ్రామంలోని కొంతమంది పిల్లలను ఎక్కించుకుని, జాతీయ రహదారి పక్కన ఉన్న చంద్రాచెర్లకు వెళ్తుండగా.. వెనుకవైపు నుంచి వచ్చిన ఓ ఐచర్ వాహనం ఢీకొట్టింది. దీంతో బస్సు వెనుక వైపు ఉన్న అద్దాలు పగిలిపోయాయి. అయితే ఆ సమయంలో బస్సులో ఉన్న విద్యార్థులంతా ముం దువైపు కూర్చొని ఉండటంతో ఎవరికీ గాయాలు కాలేదు. అందరూ సురక్షితంగా బయటపడ్డారు. దీంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఐచర్ వాహనాన్ని స్థానికులు పోలీసులకు అప్పగించారు. కనగానపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

రేపు రజకుల మహాసభను జయప్రదం చేయండి

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 26: స్థానిక లలితకళాపరిషత్‌లో ఆదివారం నిర్వహించే రజక మహాసభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రజక అభివృద్ధి సంస్థ నాయకులు కోరారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీ మేరకు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం స్థానిక కమలానగర్‌లోని రజక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఆ నాయకులు మాట్లాడుతూ.. గత ఎన్నికలకు ముందు కచ్చితంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి తీరుతామని పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక మరచిపోయారని విమర్శించారు. కార్యక్రమంలో ఏపీ రజక అభివృద్ధి సంస్థ సెక్రటరీ జనరల్ కమ్మన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ పార్వతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణస్వామి, రంగనాథ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అమలుకాని రాజ్యాంగం


అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

అనంతపురం సెంట్రల్, జనవరి 26: రాష్ట్రంలో ఐదేళ్ల నుంచి అంబేడ్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రాచరిక పాలన సాగుతోందని దళిత సంఘాలు మండిపడ్డాయి. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని ఆ సంఘాల సభ్యులు స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాట్లాడుతూ... ఈ ఐదేళ్ల పాలనలో దళితులను పొట్టున పెట్టుకోవడం ఈ వైసీపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని వాపోయారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ముక్తకంఠంగా ప్రశ్నించి గద్దెదింపాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉదయకుమార్, సంపత్‌కుమార్, వెంకటేసులు, ప్రసాద్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : ఐద్వా

అనంతపురం కల్చరల్, జనవరి 26 : భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి పిలుపునిచ్చారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ వద్దనున్న గాంధీ విగ్రహం వద్ద రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ... దేశంలో నేటి మతోన్మాద శక్తులు రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నాయని, ఈ వైఖరిని తిప్పికొట్టేందుకు దేశంలోని యువత, విద్యార్థులంతా ఐక్యమై పోరాటం సాగించాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని అంశాలను సవరణలు చేస్తూ వస్తోందని, మనుధర్మ సిద్దాంతం అమలు కోసం ప్రయత్నం కొనసాగిస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అందరూ కలిసి, భవిష్యత్‌లో రాజ్యాంగంలో సవరణలు లేకుండా భావితరాలకు ప్రతిఫలాలు అందేలా కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ రజిత, జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, నగరాధ్యక్షుడు భీమేష్, నాయకులు సోము, వీరా, ఐద్వా నాయకురాలు రామాంజనమ్మ పాల్గొన్నారు.


ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న అధికారులు (పుట్లూరు)


పతాకావిష్కరణ చేస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం)


గుత్తి: కోర్టు ప్రాంగణంలో రిపబ్లిక్ డే వేడుకల్లో ఏడీజే సాధుబాబు


గుంతకల్లు: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న డీఆర్ఎం వినీత్ సింగ్


గుంతకల్లు టీడీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్


బెళుగుప్ప: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



కంబదూరు: జాతీయ నాయకుల వేషధారణలో శారదా విద్యావిహార్ విద్యార్థులు


కుందుర్పి: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు


తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు (బొమ్మనహాళ్)


పతాకావిష్కరణ చేస్తున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు అంబోజీరావు(రాయదుర్గం)


కళ్యాణదుర్గం: ఎన్టీఆర్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఉమామహేశ్వరనాయుడు



మాట్లాడుతున్న మౌర్యపాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు(పెద్దపప్పూరు)

ఘనంగా జెండా పండగ

జిల్లాలోని పలు ప్రాంతాల్లో రిపబ్లిక్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీల కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో ఉదయమే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ రచన, ఔన్నత్యం గురించి వివరించారు.

- ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్


తహసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న అధికారులు(విడపనకల్లు)


త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న జేఎఫ్‌సీఎం మంజుల(గుంతకల్లు)


జాతీయ నాయకుల చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ (తాడిపత్రిటౌన్)


పోలీస్‌స్టేషన్ వద్ద జెండా వందనంలో సీఐ, పోలీసు సిబ్బంది(యాడికి)


గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఆర్డీవో సుష్మిత (కళ్యాణదుర్గంరూరల్)


గుత్తిలో జెండాను ఎగుర వేస్తున్న టీడీపీ నాయకుడు వెంకటశివుడు యాదవ్

చంద్రబాబు సభకు భారీగా తరలిరండి


సమావేశంలో మాట్లాడుతున్న జితేంద్రగౌడు

గుంతకల్లు, జనవరి 26: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఉరవకొండలో శనివారం నిర్వహించనున్న బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడు, పార్టీ పరిశీలకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం జితేంద్రగౌడు క్యాంపు కార్యాలయంలో పార్టీ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జితేంద్రగౌడు, పార్టీ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, తిప్పయ్య చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు సభకు నియోజకవర్గం నుంచి కనీసం పదివేల మంది కార్యకర్తలు తరలిరావాలని తెలిపారు. రాష్ట్రంలో తిష్టవేసిన దుష్టశక్తిని తరిమికొట్టడానికి ప్రతి కార్యకర్తా ఎన్నికల వరకూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనాథ్‌గౌడు, పవన్ కుమార్ గౌడు, బీఎస్ కృష్ణారెడ్డి, అనిల్ కుమార్ గౌడు, ధర్మతేజ్ గౌడు, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుమ్మనూరు వెంకటేశులు, ప్రతాప్ నాయుడు, తలారి మస్తానప్ప, టీ కేశప్ప, పాలమల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

● చంద్రబాబు ఉరవకొండ సభను జయప్రదం చేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు కేసీ హరి పిలుపునిచ్చారు. తనను పార్టీ పత్తికొండ నియోజకవర్గ పరిశీలకుడిగా నియమించినట్లు కేసీ హరి తెలిపారు.

కణేకల్లు: మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉరవకొండకు తరలివచ్చి చంద్రబాబు సభను విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మరియప్ప కోరారు.

బొమ్మనహాళ్: మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉరవకొండ నిర్వహించే రా.. కదలిరా సభలో పాల్గొని జయప్రదం చేయా లని మండల కన్వీనర్ బలరాంరెడ్డి, తెలుగు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున కోరారు.

ఒకే కాన్పులో ముగ్గురు ఆడ శిశువులు

కళ్యాణదుర్గం, జనవరి 26: పట్టణంలోని ఆర్డీటీ ఆస్పత్రిలో మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి ముగ్గురు ఆడపిల్లలకు శుక్రవారం జన్మనిచ్చింది. వీరు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. నాలుగేళ్ల కిందట మొదటి కాన్పులో లక్ష్మి ఓ పాపకు జన్మించింది. రెండో కాన్పులో సిజేరియన్ ద్వారా ముగ్గురు ఆడపిల్లలను ప్రసవించింది.


ఒకే కాన్పులో జన్మించిన ముగ్గురు ఆడపిల్లలు

25 ఇసుక ట్రాక్టర్ల సీజ్

తాడిపత్రిటౌన్, జనవరి26: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సీఐ లక్ష్మి కాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహిం చి 25 ఇసుక ట్రాక్టర్లను సీజ్‌చేశారు. పెన్నా నది నుంచి ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

బీసీలకు రాజ్యాధికారం ఘనత చంద్రబాబుదే


మాట్లాడుతున్న ఉమామహేశ్వరనాయుడు

కుందుర్పి, జనవరి 26: బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తూ, రాజ్యాధికారం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బెస్తరపల్లి గ్రామంలో జయహో బీసీ సదస్సును బీసీసెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి పరుషరత్నం, నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వరరావు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు, గ్రామస్థులు వారికి ఘన స్వాగతం పలికారు. అంతకుముందు భారీ ర్యాలీతో ఊరేగింపుగా వస్తూ వడ్డే ఓబన్న, వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ వైసీపీ అరాచకాలు ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఓటు అనే ఆయుధంతో మరో 80 రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. అధికారం చేపట్టాక రాయదుర్గం వచ్చిన సీఎం జగన్ 114 చెరువులను నీటితోనింపుతామని ప్రగల్భాలు పలికారన్నారు. నేటికీ గంపెడు మట్టి కూడా తీయలేదని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు పూల నాగరాజు, విశాలాక్షి, చౌడయ్య, నాగేందర్, రమేష్, చెన్నరాయుడు, వక్కలిగ పాండురంగమూర్తి, ధనుంజయ, తిప్పేస్వామి, రామాంజనేయులు, కిష్టప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ సభకు తరలిరండి: ఉన్నం

కళ్యాణదుర్గంరూరల్, జనవరి 26: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఉరవకొండలో నిర్వహించే రా కదలిరా సభకు తరలిరావాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయచౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ వైసీపీని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు.

ఉచితంగా మధుమేహ పరీక్ష


క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రి, జనవరి26: పట్టణంలో శుక్రవారం ఉచిత మధుమేహం టెస్ట్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ బాషా తెలిపారు. రిపబ్లిక్‌డేను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన శిబిరానికి పెద్దఎత్తున ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకున్నారన్నారు.

ఒక్కచాన్స్ అంటూ ముంచేసిన జగన్ రెడ్డి

కళ్యాణదుర్గంరూరల్, జనవరి 26: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క చాన్స్ అంటూ ప్రజలకు ముద్దులు పెట్టిన సైకో జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే వారందని ముంచేశాడని మాజీ మంత్రి పరషరత్నం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వరరావు యాదవ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడుతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయన్నారు. అవినీతి, అక్రమమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, కనుమ చౌడయ్య, బ్యాళ్ల నాగేంద్ర రమేష్, మల్లికార్జున, చంద్రాయుడు, తలారి సత్యప్ప, మంజు, మధు, అనిల్ పాల్గొన్నారు.

ఇదే నా చివరి పతాకావిష్కరణ: కాపు

రాయదుర్గం, జనవరి 26: అభివృద్ధిలో రాయదుర్గంను ఉన్నత స్థానంలో నిలిపిన తనకు ఎమ్మెల్యే హోదాలో ఇదే చివరి జాతీయ పతాకావిష్కరణ అని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో రిపబ్లిక్‌డే వేడుకలలో భాగంగా ఆయన హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏపీఐఐసీ చైర్మన్, వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కూడా హాజరయ్యారు. ఇరువురు కనీసం పలకరించుకోకుండా ఎడముఖం, పెడముఖంగా ఉన్నారు. ఈక్రమంలో హాజరైన కౌన్సిలర్లు, అధికారులలో ఉత్కంఠత నెలకొంది. ఎమ్మెల్యే కాపు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నాయకులంతా తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి కష్టంలోనైనా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

వైసీపీకి కొత్తమిద్దె సోదరుల గుడ్‌బై

యల్లనూరు, జనవరి26: మండలంలో బలమైన బీసీ నాయకులు కొత్తమిద్దె సోదరులు వైసీపీకి గుడ్‌బై చెప్పి శనివారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. శుక్రవారం తన ఇంటిలో కార్యకర్తలు, అనుచరులతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓబులేసు తెలిపారు. తనతోపాటు తన సోదరుడు మాజీ జడ్పీటీసీ వెంకటరమణ, అతడి భార్య ప్రస్తుత వైస్ ఎంపీపీ సావిత్రితోపాటు సుమారు 300మంది దాకా కార్యకర్తలు ఉరవకొండలో జరిగే రా.... కదలిరా సభకు తరలివెళ్లి చంద్రబాబు సమక్షంలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

తుది ఓటరు జాబితాలోనూ తప్పులే

యాడికి, జనవరి26: ఇటీవల వెలువరించిన తుది ఓటరు జాబితాలోను తప్పులు దొర్లడంతో ఓటుహక్కులేని ఓటర్లు విస్మయం చెందుతున్నారు. మండలంలోని పిన్నేపల్లి గ్రామానికి చెందిన సూర్యనారాయణ ఏళ్ల తరబడి గ్రామంలో నివసిస్తున్నాడు. ఇతడికి సంబంధించిన ఆధార్, రేషన్, ఓటరు కార్డులు అన్ని గ్రామంలోనే ఉన్నాయి. ముసాయిదా ఓటరు జాబితాలో సూర్యనారాయణకు ఓటు హక్కు ఉంది. తుది ఓటరు జాబితాలో మాత్రం సూర్యనారాయణ ఓటు డిలిట్ చేశారు. దీంతో తనకు తెలియకుండానే తన ఓటు తొలగించడంపై సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ఉపాధ్యాయురాలి ఓటు తొలగింపు

బొమ్మనహాళ్, జనవరి 26: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రాచనిగౌని సురేఖ ఓటును తొలగించారు. కారణం తెలపకుండానే తన ఓటును తొలగించారని ఉపాధ్యాయురాలు సురేఖ తెలిపారు. మండలంలోని శ్రీధరట్ట గ్రామంలో ఓటు హక్కు ఉందని, స్థానికంగానే భూమి, ఇల్లు సొంతంగా ఉందని, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఓటరు లిస్టులో తమ పేరు లేకుండా చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.


రాచనిగౌని సురేఖ

నేమకల్లు కొండల్లో భారీ పేలుళ్లు

దెబ్బతింటున్న ఇళ్లు, బోరుబావులు... భయాందోళనలో గ్రామస్థులు

బొమ్మనహాళ్, జనవరి 26: మండలంలోని నేమకల్లు కొండల్లో క్వారీ యాజమాన్యులు భారీ ఎత్తున కంకర కోసం పేలుళ్లు నిర్వహించడంతో ఇళ్ల గోడలకు పగుళ్లు వస్తున్నాయని, తాగునీటి బోర్లు పూడిపోతున్నా యని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల మేరకు తక్కువ సామర్థ్యంతో పేలుళ్లు నిర్వహించాల్సి ఉండగా క్వారీ యజమానులు వాటిని పాటించడం లేదు. భారీ స్థాయిలో బ్లాస్టింగ్ చేయడం వల్ల ఇళ్లల్లో వైబ్రేషన్ రావడంతో వంటపాత్రలు, గిన్నెలు, సామాన్లు కింద పడిపోతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇళ్ల ప్రహరీలు, చిన్న చిన్న గోడలు, నెర్రెలు చీలి పాడైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ శబ్దాలతో తమ జీవన విధానాలతో పాటు వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోందని వారు వాపోయారు. గురువారం సాయంత్రం నేమకల్లు గ్రామ శివారు కొండల్లో పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేయడం వల్ల రెండు తాగునీటి బోర్ల మోటార్లు లోపలికి పోవడంతో పాటు బోరుబావులు పూడిపోయినట్లు గ్రామ సర్పంచ్ పరమేష్, ఉప సర్పంచ్ తిమ్మప్ప, స్థానికులు వసేకేరప్ప, బస్సప్ప, హనుమంతప్ప తదితరులు పేర్కొన్నారు. నేమకల్లు కొండల్లో 16 కంకర మెషీన్లు, రెండు క్వారీలు నడుస్తున్నాయి. అయితే ఎన్నడు లేని విధంగా గురువారం సాయంత్రం పేలుళ్లు జరగడంతో గ్రామమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నిబంధనలు పాటించని వీరిపై మైన్స్ అండ్ జియాలజీ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.



పేలుళ్ల శబ్దానికి బీటలు వారిన ప్రహరీ, పూడుకుపోయిన తాగునీటి బోరుబావిని చూపిస్తున్న స్థానికులు